క్లుప్తంగా

ప్రత్యేక బలగాల కవాతు

భీమవరం: రానున్న సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మంగళవారం భీమవరం పట్టణంలోని మెంటేవారితోట ప్రాంతంలో సీఆర్పీఎఫ్, పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ సీఐ అడబాల శ్రీను మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలకు పోలీసులు భరోసా కల్పించేందుకు కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్ఐ ఎస్.వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయినులకు సత్కారం

భీమవరం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమవరం పట్టణ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినిలను ఎస్టీయూ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పీఆర్‌వీఎస్ సాయివర్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కె రామచంద్రరావు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని వారిని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వి జనార్దనరావు, కార్యదర్శి ఉదయ్‌కుమార్, పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీవీ సత్యనారాయణ,సుధాకర్, యు రమేష్ పాల్గొన్నారు.

ఐక్యంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి



వేంద్రలో సర్పంచ్, ఎంపీటీసీని సన్మానిస్తున్న ఎంపీపీ చంటిరాజు

పాలకోడేరు: ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని పాలకోడేరు ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు) సూచించారు. పాలకోడేరు మండలం వేంద్రలో సుమారు రూ. 40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా సోమవారం పంచాయతీ పాలకవర్గానికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కడలి నాగేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు పాలా జ్యోతి, వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె నాగార్జున, ఈవోపీఆర్డీ డి ఆంజనేయులు, ఆర్ఐ నాగభూషణం నాయుడు, పంచాయతీ కార్యదర్శులు పోలయ్య, ఉప సర్పంచ్ భూపతి రాజు సుబ్బరాజు, వార్డు మెంబర్లు కూనిశెట్టి బాలాజీ, కుక్కల సాయి కృష్ణ, బొక్కా లక్ష్మి, గూడూరి కిరణ్, సాన బోయిన మాధవి లత, బుడితి నాగరాజు, గుత్తుల దేవి శ్రావణి, భూపతి రాజు వెంకట సత్యనారాయణ రాజు, కేశ బోయిన హేమలత, గడి ధన కుమారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉజ్వల గ్యాసు కనెక్షన్లపై శ్రద్ధ

భీమవరం(ప్రకాశం చౌక్): ఉజ్వల ఉచిత గ్యాసు కనెక్షన్ల లబ్ధిదారులకు అందజేయుటలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. సోమ వారం జిల్లా జాయింటు కలెక్టర్ చాంబర్‌లో సివిల్ సప్లై అధికారులు, ఆయిల్ కంపెనీ సేల్స్ అధికారులతో ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్‌లపై జాయింటు కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 28,885 మంది లబ్ధిదారులకు నుంచి దరఖాస్తులు సేకరించామన్నారు. ఈ పథకాన్ని మరింత సమర్ధవంతంగా ప్రజలకు తీసుకువెళ్లాలని బీపీఎల్ కార్డుదారులకు తక్షణమే ఈ పథకం ద్వారా గ్యాసు కనెక్షన్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌వో యస్.సరోజ, ఏఎస్‌వో యం. రవిశంకర్, హెచ్ సీపీఎల్ సేల్స్ అధికారి జి.వెంకటేశ్వరరావు, ఎల్‌టీసి సేల్స్ అధికారి రామప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన

ఉండి: ఎన్నికల ప్రవర్తనా నియమావళి తూచా తప్పక అమలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ఉండి ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై ఉండి నియోజకవర్గం సంబంధించి మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఎన్నికల సంఘం నియమ నిబంధనలను క్షుణ్ణంగా తెలుసుకొని ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.

ఏలూరుపాడులో ముగిసిన కల్యాణ మహోత్సవాలు

కాళ్ల: మండలం ఏలూరుపాడులో గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా శృంగవృక్షం దత్త పీఠం నాగనందస్వామీజీ సోమవారం ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులనుద్దేశించి చేసిన ప్రవచనాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన

- పేదల కోసం వందల ఎకరాలు భూసేకరణ చేశాం
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



వీరవాసరం: మెంటపూడిలో మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం(ప్రకాశం చౌక్): కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం మెంటేపూడి, పెర్కిపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని, ప్రతి రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గత ఐదేళ్లగా భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధికి శాయశక్తులా కృషి చేసానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు హయంలో భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. సంక్షేమ అభివృద్ధికి నిరంతరం బాటలు వేసే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజవర్గంలో తనకు ప్రజలు పూర్తిగా అండగా ఉండాలని ఆయన కోరారు. మెంటేపూడిలో రూ.36 కోట్లతో మంచినీరు సరఫరా పథకాన్ని ప్రారంభించారు. పెర్కిపాలెంలో రూ.10 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. రూ.26 లక్షలతో నిర్మిస్తున్న వాటర్ ప్లాంట్‌కు శంఖుస్థాపన చేశారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు, జెసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైసీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ, పెరికిపాలెం సర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు, మెంటేపూడి సర్పంచ్ కొల్లా సుధా కృష్ణకుమారి, పి.సాల్మన్ రాజు, గెద్దం భాస్కరరావు, చావాకుల సత్యనారాయణమూర్తి, బొంతు రమేష్ ,శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మంచినీటి సమస్య లేని భీమవరంను సాధించాం

భీమవరం(ప్రకాశం చౌక్): మంచినీటి సమస్యలేని భీమవరంను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో సాధించుకున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అమృత పథకంలో 39 వ వార్డులో రూ.2.62 కోట్ల నిధులతో 12 లక్షల లీటర్ల నీటి కెపాసిటీతో నిర్మించిన మంచినీటి రిజర్వాయర్‌ను సోమవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ముందుగా 38వ వార్డు బి.వి రాజు సమీపాన 34 లక్షలతో నిర్మించనున్న వార్డు సచివాలయానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దుర్గాపురం మెయిన్ రోడ్డు నుంచి లంకపేట వరకు రూ.1.20 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ కొల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ భీమవరంకు పూర్తిస్థాయిలో మంచినీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని, కోటి లీటర్ల సామర్థ్యాన్ని పెంచి రోజుకి మూడు కోట్ల లీటర్ల మంచినీటిని పట్టణ ప్రజలకు అందించే విధంగా పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అమృత పథకంలో నిర్మించిన మూడు రిజర్వాయర్లలో ఇప్పటికే రెండింటిని ప్రారంభించడం జరిగిందని అన్నారు. బీసీ కాలనీలో నిర్మించిన మరొక రిజర్వాయర్‌ను త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. గతంలో భీమవరం పట్టణంలో మంచినీటి కోసం ప్రజలు రోడ్లపై బిందెలతో వాటర్ ట్యాంకులు కోసం ఎదురు చూస్తూ ఇబ్బందులు పడే వారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో భీమవరంలో గడిచిన 58 నెలల్లో 100 కోట్లను దాటి అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.

– అంజిబాబు కూడా నాన్ లోకలే...

పవన్ కళ్యాణ్ మాదిరిగానే మాజీ ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు కూడా నాన్ లోకలేనని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గుర్తు చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ భీమవరంలో తాను చేస్తున్న అభివృద్ధిని చూసి తనకు పరిపాలనలో నూటికి నూరు మార్కులు వేసి మరో నియోజకవర్గానికి ఆయన వెళ్లడం జరిగిందని అన్నారు. ఈ విషయాన్ని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలోచించుకోవాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి మీరంతా కలిసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, పబ్లిక్ హెల్త్ డీఈ ఆర్ విజయ్, ఎంఇ త్రినాధరావు, మాజీ కౌన్సిలర్ కొల్లి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, జేసీఎస్ కన్వీనర్ ఏఎస్ రాజు, కోయ శ్రీ రామమూర్తి, సువ్వాడ ఏసు, కాంట్రాక్టర్ నరసింహ వర్మ, డేరా రామకృష్ణ, బోడసింగు ఆదినారాయణ, నల్ల వెంకటలక్ష్మి, రావి భారతి, తెలుగు మేరీ, అంబటి మాధవి, దాఖరపు అప్పారావు, మానేపల్లి నాగన్న బాబు, పాలవెల్లిమంగా, కానుబోయిన వెంకటరమణ, గాదిరాజు రామరాజు, పెన్మాడ శ్రీను, కొట్టి కుటుంబరావు, రేవూరి గోగిరాజు, మద్దాల రమణ, నల్లం రాంబాబు, పిల్లి మునలయ్య, చిగురుపాటి సందీప్, కొప్పర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ భవనం ప్రారంభం

భీమవరం అర్బన్: మండలంలోని సుమారు రూ. 30 లక్షలతో ఆధునికీకరించిన మండల పరిషత్ భవనాన్ని సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహ రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఎంపీడీవో బీకేఎస్ఎస్ వెంకటరామన్, రాష్ట్ర ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ కొప్పర్తి సత్యనారాయణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయం

ఆకివీడు: రైతు సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య చెప్పారు. మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం సోమవారం స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయం వద్ద జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన సీతారామయ్య మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయాన్ని పండగ చేసి చేశారన్నారు. అన్నదాత దేశానికి, రాష్ట్రానికి వెన్నుముకగా జగన్ తయారు చేశారన్నారు. ప్రకృతి వైపరిత్యాలకు నష్టపరిహారం, ఉచిత బీమా సౌకర్యం అందజేశారని సీతారామయ్య చెప్పారు. కార్యక్రమంలో చైర్మన్ సీతారామయ్యను, డైరెక్టర్ ఎరిచర్ల సాంబర్లిన్, రైతు చల్లా రావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, ఏఈ జి.రాము, ఏఓ ప్రియాంక, పశుసంవర్ధక అధికారిణి కెల్లా సత్య భార్గవి, రైతులు కొటికల పూడి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులే స్టార్ క్యాంపెయినర్లు

- టీడీపీ కూటమితో ఒరిగేదేమీ లేదు
- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



ఉండి: వెలివర్రులో ఇంటిస్థలాల హక్కుపత్రాలు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



కాళ్ల : కోపల్లెలో లబ్ధిదారులకు ఇంటి హక్కు పత్రాలు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఉండి: లబ్ధిదారులే మా స్టార్ క్యాంపెయినర్లు అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్టే రాజకీయాలను పక్కనపెట్టి లబ్ధిదారులు జగన్‌మోహన్‌రెడ్డికి జై కొడుతున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహారాజు అన్నారు. ఉండి మండలం సోమవారం మహదేవపట్నం,వెలివర్రు గ్రామాల్లో జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ మంచి చేశారు. కాబట్టి పార్టీలు చూడకుండా జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు అభినందిస్తున్నారని అన్నారు. వారే జగన్‌మోహన్‌రెడ్డికి స్టార్ క్యాంపెయినర్లుగా మారి ప్రతి సభలోను, సమావేశాల్లో లబ్ధిదారులే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తామంటూ కేరింతలు కొడుతూ చెబుతున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన లబ్ధిదారులు కూడా మనకు మంచి చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి ఓట్లు వేద్దామంటూ ప్రచారం చేస్తున్నారని ఇదంతా చాలా ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఎంతో మంది నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు.పేదలు బాగుపడుతుంటే చూడలేనివాడు చంద్రబాబు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, ఉపసర్పంచ్ ముదునూరి సుబ్బరాజు, ముదునూరి కొండరాజు, కళ్ళేపల్లి సతీష్‌రాజు, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వరరావు, జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, వైస్ ఎంపీపీ గుత్తుల కనకమహాలక్ష్మీ, బాలం తులసీ, రుద్రరాజు నాగ సంజీవరాజు, కడలి శ్రీనివాస్, సాబోయిన దుర్గారావు, గుడాల శ్రీను,కలవల కంచివర్ధన్‌రాయుడు, దంపబోయిన భాను,పస్తుల వెంకటనారాయణ తదితర వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద ప్రజలకు సీఎం జగన్ ఆస్తి హక్కు కల్పించారు

కాళ్ల: రాష్ట్రంలో పేద ప్రజలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు తెలిపారు. కాళ్ల మండలం లో వేంపాడు, కోపల్లె, బొండాడ, బొండాడ పేట, జక్కరం, ఎల్ఎన్ పురం, ఆనందపురం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల హక్కు పత్రాలను సుమారు 795 మంది లబ్ధిదారులకు కోపల్లె గ్రామంలో ఉన్న వైఎస్సార్ లేఅవుట్లో ఇళ్ల పట్టా పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవాడి భవిష్యత్తు బాగుండాలంటే మరలా జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కోపల్లే గ్రామంలో నూతనంగా నిర్మించిన మహాప్రస్థానాన్ని (స్మశాన వాటిక), తూర్పు పేటలో ఓపెన్ డ్రెయినేజీను, పసలకోనేరు సమీపంలో మండల ప్రజాపరిషత్ సహాయ నిధులు ద్వారా సుమారు రూ.3 లక్షలతో సీసీ రోడ్డును, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం నందు జిల్లా ప్రజా పరిషత్ సహాయ నిధులు ద్వారా రూ.20 లక్షలతో సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స విశ్వనాథ రాజు, జెడ్పీటీసీ పశ్చిగోళ్ల సోమేశ్వరరావు, జిల్లా సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, వీరమల్లు బోసు, దంతులూరి కోటేశ్వరరావు, చెప్తే, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మన్నే వరలక్ష్మి నాగరాజు, తానంకీ నాగరాజు,డొక్కు సోమేశ్వరరావు, గోళ్ల సత్యనారాయణ, ఇర్రింకి పద్మావతి, బూడి నాగమణి, కుచంపుడి లక్ష్మీపతిరాజు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటే జగనన్న పథకాలు



16వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఆకివీడు: జగనన్న సంక్షేమ, అభివృద్ధి రథ చక్రాలు ప్రజల ముంగిటే తిరుగుతున్నాయని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, భీమవరం అసెంబ్లీ పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు చెప్పారు. స్థానిక నగర పంచాయతీ 16వ వార్డు, 7వ వార్డులో గడపగడకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని చెప్పారు. పేద ప్రజల అభివృద్ధి, వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటికీ రెండు లక్షలు నుంచి రూ.10 లక్షల వరకూ లబ్ధిపొందారన్నారు. మీ బిడ్డ ద్వారా మీ ఇంట్లో లబ్ధి జరిగితేనే ఓటు వేయండని ధైర్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెబుతున్నారని, ఆయన ఇచ్చిన ధైర్యంతోనే మీ వద్దకు వచ్చి మీరు పొందిన లబ్ధిని వివరిస్తూ ఓట్లూ అభ్యర్థిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌నే గెలిపించుకుంటే పథకాలన్నీ పొందవచ్చునన్నారు. చంద్రబాబు కూటమి చెప్పే మాటలు మోసపూరితమైనవని, ఏరుదాటి తెప్ప తగలవేసే విధానంతో అధికారం చేపట్టాలని యోచిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి, నగర పంచాతీ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, వైస్‌చైర్మన్ వంగా జ్యోత్స్న, తూర్పుకాపు డైరెక్టర్ జగ్గరోతు విజయ్, కౌన్సిలర్లు దొడ్డి జగదీష్, నిమ్మల నాగు, గేదల అప్పారావు, ఎండీ.జక్కీ, మన్నే లలితాదేవి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు అంబటి రమేష్, జేసీఎస్ కన్వీనర్ శిరపు శ్రీనివాస్, గుండుగొలను సావిత్రి, ఎండీ.ఆలీ, మాబూ, కుంకట్ల దానయ్య, చంద్రావతి, జోగి నాగరాజు, కుంచాడ బాబ్జీ, తిప్పా దుర్గాభవానీ, మన్నే పోతరాజు, గుర్రం హరి, కురెల్ల పోలు, పడాల కిషోర్‌రెడ్డి, వల్లూరుపల్లి రవి, ఈవీవీ.సత్యనారాయణ, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



వెంపలో ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాల అమలు చేశామని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు అల్లూరి కృష్ణంరాజు అన్నారు. భీమవరం మండలంలోని వెంప గ్రామంలో సోమవారం గడప గడపకూ సంక్షేమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి కృష్ణంరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని తెలిపారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కలిదిండి అప్పలరాజు, సొసైటీ త్రి సభ్య కమిటీ చైర్మన్ కలిదిండి మురళీకృష్ణంరాజు, తిరుమాని ఏసు, గూడపల్లి పెద్దిరాజు, దాట్ల శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్‌లో లాంగ్‌టర్మ్ ఇంటర్న్‌షిప్

భీమవరం: భీమవరం డీఎన్నార్ కళాశాలలో లాంగ్‌టర్మ్ ఇంటర్న్‌షిప్‌ను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు), ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు మాట్లాడుతూ క్లాసులను టాలెంట్ షైన్ ఇండియా సంస్థ ద్వారా నిర్వహిస్తున్నామని దీని ద్వారా కమ్యూనికేషన్ స్కిల్, సాఫ్ట్ స్కిల్, ఎనలాటికల్ స్కిల్స్‌ను విద్యార్థులకు నేర్పించి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమేగా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ షైన్ సీఈఓ వేణు గోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ బీఎస్ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధే ధ్యేయం



ఉండి కొత్తపేట వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: నియోకవర్గ కేంద్రం ఉండి అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తోందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. సోమవారం ఉండి కొత్తపేటలో ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.10 లక్షల అంచనాలతో వంతెన పునఃనిర్మాణ పనులకు పీవీఎల్ భూమిపూజ చేశారు. అలాగే ఉండి కోండ్రోతుపేటలో రూ.5 లక్షలతో స్టేట్‌బ్యాంక్ రోడ్డు, రూ.5.50 లక్షలతో నిర్మాణం చేపట్టే సీసీరోడ్డు పనులను పీవీఎల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి అనేది కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోనే జరిగిందన్నారు. గత ప్రజాప్రతినిధులు ఓట్లు దండుకునేందుకు కొబ్బరికాయలు కొట్టి చేతులు దులుపుకున్నారని అన్నారు. ప్రజలను మాయ చేసి మోసం చేసేందుకు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గత ఎన్నికల్లో చేసిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా ఉండి సీటులో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేసి మన అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని అన్నారు. ప్రతీ గ్రామంలోను సీసీరోడ్లు, సీసీ డ్రెయిన్‌లు, పైపులైన్‌లు, ఫిల్టర్‌బెడ్‌లు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌లు ఇలా అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇప్పటికే రూ.100 కోట్ల ముఖ్యమంత్రి అత్యవసర నిధులతో నియోజకవర్గంలోని వివిధ రోడ్లు నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు,స్టేట్‌డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, ఎంపీటీసీ గిరడ రమణశ్రీనివాస్, బ్యాంకు డైరెక్టర్ కరిమెరక శివనాగరాజు, వార్డు సభ్యులు నౌడు సురుష్, వెంకన్న, నాయకులు బాలం తులసీ, బడుగు బాలాజీ, సిరికి ఎర్రయ్య, మల్లువలస సత్యనారాయణ, జంపా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

ఉండి: ఆలయ అభివృద్ధికి నూతన కమిటీలు కృషి చేయాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తెలిపారు. సోమవారం వెలివర్రు వీరపేరంటాలమ్మ అమ్మవారి ఆలయ నూతన కమిటీ ఏర్పడిన సందర్భంగా వారికి అభినందన సత్కార సమావేశాన్ని సోమవారం వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ముదునూరి కొండరాజు, కళ్ళేపల్లి సతీష్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ గాదిరాజు వెంకట్రాజు, సభ్యులు కళ్ళేపల్లి రామచంద్రరాజు, ముదునూరి వీర్రాజు, మత్యాలపల్లి అర్జునరావు, నల్లూరి గంగారత్నం, పెచ్చెట్టి జేజేశ్వరి, గుబ్బల సత్యవది, తలపల చెంచులక్ష్మీ, ఎన్ని దమయంతి, ఎక్‌అఫీషియో సభ్యుడుగా కాళ్ళకూరి సురేష్ కుమార్‌లను పీవీఎల్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు సానబోయిన దుర్గారావు, రుద్రరాజు సంజీవరాజు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, చిలుకూరు సర్పంచ్ ముదునూరి వెంకటసోమరాజు, గలావిల్లి ధనుంజయ, కరిమెరక శివనాగరాజు, ఎంపీటీసీలు ఈది ఎడ్వర్డ్ జాన్సన్,కరణం త్రిమూర్తులు, బాలం తులసీ, ఆలయ మేనేజర్ ఫణికిశోర్ తదితరులు పాల్గొన్నారు.